సహకార సంఘం అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న చైర్మన్ పురుషోత్తం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్ 29: సహకార సంఘం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసి, సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తానని కూనారం పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం అన్నారు. కూనారం సహకార సంఘం సర్వసభ్య సమావేశం రైతువేదికలో ఆదివారం నిర్వహించారు. సీఈవో బోడకుంట్ల విజేందర్ సంఘం నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బీసగోని తిరుపతి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, విండో డైరెక్టర్లు కొట్టె కొమ్ము గట్టయ్య, ఎల్కపెల్లి చెంద్రయ్య, విజయ్, మాజీ సర్పంచ్ డొనికెన విజయ మొగిళి, మాజీ ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి రాజమల్లు, జెట్టి దేవేందర్, మాజీ చైర్మెన్లు కొట్టె సమ్మయ్య, దుంపల పురుషోత్తం, నాయకులు, సాదనవేన కొమురయ్య, సత్యనారాయణ, సిబ్బంది విజేందర్, కొట్టె కిరణ్‌కుమార్, కొమ్ము సతీశ్, సంఘం పరిధిలోని రైతులు పాల్గొన్నారు. అనంతరం కూనారం క్లస్టర్ ఏఈవో రాజు ఇటీవల సుల్తానాబాద్ మండలం కనుకులకు బదిలీ కాగా రాజును పలువురు సత్కరించారు.

నిస్వార్థంగా సేవ చేస్తా.. ఆదరించండి

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి

నరేందర్ రెడ్డిని సన్మానిస్తున్న పట్ట భద్రులు

ధర్మారం ,సెప్టెంబర్ 29: పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, తనను గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికే వన్నెతెస్తానని కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. ధర్మారంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ధర్మారం,ఎండపల్లి, వెల్గటూర్ మండలాల పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడారు. తాను కార్పొరేట్‌కు దీటుగా విద్యాసంస్థలను నెలకొల్పి నిస్వార్థంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాని తెలిపారు. తాను తొలిసారి ఎమ్మెల్సీ పదవికి పోటీ చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. పట్ట భద్రులు తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రతినిధులు అంజిబాబు, రవి ఆర్గనైజర్లు మునీందర్, వీ నారాయణ, జీ కుమార్, శేఖర్, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు జైన సురేశ్ కుమార్, బుధారపు మహేందర్, పాములపర్తి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి, అలయన్స్ జోన్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ పాల్గొన్నారు.

'రుడా' ఏర్పాటుకు అడుగులు

- దీపావళి కి పూర్తి చేసే అవకాశం
- ప్రతిపాదన తయారీలో అధికారుల నిమగ్నం
- చుట్టూ 35 కి.మీ మేర గ్రామాలు విలీనం

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

కోల్‌సిటీ, సెప్టెంబర్ 28: రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటుకు బల్దియా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ దీపావళి పండుగ నాటికి రుడా రూపురేఖలు పూర్తిగా సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇటీవల రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈనెల 10న అభివృద్ధి పనులపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక అధికారులకు రుడా ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆ నేపథ్యంలో కార్పొరేషన్‌తోపాటు జిల్లా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు రుడా ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించారు. రామగుండం కార్పొరేషన్ నుంచి ఎటు చూసినా 35 కిలోమీటర్ల విస్తీర్ణంలో గ్రామాలను విలీనం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంథని మున్సిపాలిటీ, ఇటు పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని గ్రామాలు రుడాలో కలవనున్నాయి. ఐతే ఆయా మండలాల్లోని ప్రజాపరిషత్, రెవెన్యూ కార్యాలయం అధికారుల సహకారం తీసుకొని ఏయే గ్రామాలను విలీనం చేయాలన్న అంశంపై టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలిస్తున్నారు. పురపాలక సంఘంగా ఉన్న రామగుండం 2014 డిసెంబర్‌లో కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం కార్పొరేషన్ 50 డివిజన్లుగా విస్తరించి యైటింక్లయిన్ కాలనీ నుంచి గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండం, ఫర్టిలైజర్‌సిటీ ప్రాంతాలు ఉన్నాయి. దాదాపు రూ.2.30లక్షల వరకు జనాభా ఉంది. రుడా ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. కలెక్టర్ ఆదేశాలతో రూడా ఏర్పాటైతే జనాభా పెరుగుదల అంశాలు, మంథని , పెద్దపల్లి మున్సిపాలిటీల నుంచి ఏఏ గ్రామాలు విలీనం చేస్తే సమస్యలు తలెత్తుతాయా లేదా అన్న వాటిని ప్రాథమికంగా పరిశీలిస్తున్నారు. ఈ దీపావళి నాటికి జిల్లా కలెక్టర్‌కు పూర్తి స్థాయి నివేదికలు సమర్పించేందుకు కసరత్తు జరుగుతుంది.

పీఏసీఎస్ బలోపేతానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, సెప్టెంబర్ 29 : సహకార సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. ధూళికట్టలో పీఏసీఎస్ చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు అధ్యక్షతన ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు సహకార సంఘాల ద్వారా లబ్ధిపొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ధూళికట్ట విండో రూ. 18 లక్షల నుంచి రూ. కోటి దాకా డిపాజిట్లు సేకరించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పాలక వర్గ సభ్యులు, రైతులు సన్మానించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మూల చెరువును పరిశీలించారు. వైస్ చైర్మన్ కంది మల్లారెడ్డి, విండో మాజీ అధ్యక్షుడు గండు సంజీవ్, డైరెక్టర్లు పోల్సాని పుల్లారావు, బత్తిని లచ్చయ్య, కాల్వ ఐలయ్య, కన్నం లక్ష్మి, కొమ్మ లక్ష్మి, రేవెళ్లి సమ్మయ్య, కొమ్మ భూమయ్య, కల్వల ఎల్లమ్మ, భగవంతరావు, సీఈవో రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాలల ఆత్మగౌరవానికి కృషి

జ్యోతినగర్, సెప్టెంబర్ 29: మాలల ఆత్మగౌరవం కాపాడేందుకు కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఎన్టీపీసీలోని లక్ష్మీ నర్సింహాగార్డెన్‌లో ఆదివారం మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేకే నాగరాజు, సమతా సైనిక్ దళ్ ప్రధానకార్యదర్శి దిగంబర్ కాంబ్లే, టీమ్ సభ్యులు గుమ్మడి కుమారస్వామి, సుదర్శనం, కే ఆనంద్, జేవీ రాజు, దొంత శ్రీనివాస్, దామెర నర్సయ్య, కే రమేశ్, పసుల రామ్మూర్తి, జగన్‌మోహన్, కూన రవికుమార్, నర్సయ్య ఉన్నారు.

బొగ్గు గని కార్మికుల బోనస్‌పై చర్చలు ప్రారంభం

గోదావరిఖని, సెప్టెంబర్ 29: బొగ్గు గని కార్మికులకు బోనస్ నిర్ణయించేందుకు కోల్ ఇండియా లిమిటెడ్(సీఐఎల్) స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం న్యూఢిల్లీని సీఐఎల్ కార్యాలయంలో చర్చలు ప్రారంభమయ్యాయి. ముందుగా నాలుగు సంఘాల నేతలు తమలో తాము చర్చించుకోని వ్యూహం రచించారు. యూనియన్లు సంయుక్తంగా రూ. 1.5 లక్షల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యం ముందు ప్రతిపాదిన పెట్టారు. సీఐఎల్ చైర్మన్ పీఎం ప్రసాద్ అధ్యక్షతన స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశానికి బీఎంఎస్ నుంచి సుధీర్ ముర్డే, మజ్నుల్ హక్ అన్సారీ, హెచ్ఎంఎస్ నుంచి నాథూలాల్ పాండే, శివకుమార్ యాదవ్, ఏఐటీయూసీ నుంచి రామేంద్రసింగ్, సీఐటీయూసీ నుంచి డీడీ రాంనందన్ హాజరు కానున్నారు. సింగరేణి నుంచి బీఎంఎస్ తరపున యాదగిరి సత్తయ్య, హెచ్ఎంఎస్ నుంచి రియాజ్ అహ్మద్, ఏఐటీయూసీ నుంచి హరిద్వార్‌సింగ్, సీఐటీయూసీ నుంచి ఆర్పీసింగ్ ప్రత్యామ్నాయ సభ్యులుగా ఉన్నారు.

పోచమ్మ కొలుపులో పూజలు చేస్తున్న గ్రామస్తులు

పోచమ్మ తల్లి ఉత్సవాలు

జూలపల్లి, సెప్టెంబర్ 29 : జూలపల్లిలో గ్రామస్తులు, పంబాల పూజారులు పోచమ్మ తల్లిని ఊరి పొలిమేర దాకా ఎల్లనంపారు. భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్లను పునప్రతిష్టించి పంబాల పూజారులు పట్నం వేసి అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇక్కడ కుల సంఘాల నాయకులు కొప్పుల మహేశ్, నాడెం శ్రీధర్, మేర్గు రమేశ్, ఎల్కపెల్లి లచ్చయ్య, గడ్డం నర్సింహారెడ్డి, సిరికొండ కొమురయ్య, కొమ్మ ఐలయ్య, చీగుర్ల బీరయ్య, పెద్దోళ్ల ఐలయ్య, లోక రాజిరెడ్డి, బండి స్వామి, లోక రవీందర్‌రెడ్డి, నెరువట్ల సాగర్, బొంగాని కన్కయ్య, తాటికొండ వేణు, చొప్పరి రవి, నగునూరి నారాయణ, చింతమల్ల వీరయ్య పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్29: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూనారంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల లోపు ఉన్న రైతులందరికి రుణమాఫీ వర్తింపజేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని విమర్శించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రుణమాఫీ కాని రైతులందరితో అక్టోబర్1న కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, వైస్ చైర్మన్ బీసగోని తిరుపతి, మాజీ సర్పంచ్ బుర్ర మంగ సదానందం, మాజీ ఎంపీటీసీ లు కొల్లూరి రమ రాజమల్లు, జెట్టి దేవేందర్, నాయకులు కొట్టె సమ్మయ్య, కుంభం రాజు, ఎల్కపెల్లి చంద్రయ్య, విండో డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.

పరామర్శ

జూలపల్లి, సెప్టెంబర్ 29 : జూలపల్లి మాజీ సర్పంచ్ పొట్టాల మల్లేశంను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మల్లేశం తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందారు. మల్లమ్మ చిత్ర పటంపై పూలు చల్లి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం, నాయకులు బండి రాజయ్య, మెండె రాజయ్య, పొలగాని సతీశ్, అంకూస్, గుంటి శంకర్, బొప్పెనపెల్లి చంద్రయ్య, కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల కనుకయ్య ఉన్నారు.

సమ సమాజం కోసం మహిళలు పోరాడాలి

కోల్‌సిటీ, సెప్టెంబర్ 29: అసమానతలు లేని సమ సమాజం కోసం చేస్తున్న పోరాటంలో మహిళలు భాగస్వాములు కావాలని జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని భాస్కరరావు భవన్‌లో ఆదివారం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడారు. సనాతన ధర్మం పేరిట ఆంక్షలు విధించి మహిళా శక్తిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఎన్డీఏ పాలనలో కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలు అవలంబించిందన్నారు. రమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కనకరాజ్, సమాఖ్య నాయకురాలు మడికొండ ఓదెమ్మ, చింతల సుజాత, బోడకుంట్ల విజయ, ఆశాల ఓదెక్క, మహిళలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ కన్వీనర్‌గా ఆసాల రమ, కో-కన్వీనర్‌గా శనిగరపు తిరుమల, సభ్యులుగా ఓదెమ్మ, తాటిపల్లి భాగ్య, కలవేన విజయలక్ష్మి, సుజాత, తార, విజయ, రాజమ్మను ఎన్నుకున్నారు.

బహుమతులు అందజేత

జ్యోతినగర్, సెప్టెంబర్ 29: హిందీ పక్వాడా వారోత్సవాలను పురస్కరించుకొని ఎన్టీపీసీ యాజమాన్యం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఇటీవల అవగాహన పోటీలు నిర్వహించింది. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి నిర్వహించిన ముగింపు వేడుకల్లో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వేదికపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ హిందీ రాజభాష అధికారి ఆదేశకుమార్ పాండే, జీఎంలు, దీప్తి మహిళా సమితి సభ్యులు, ఉన్నతాధికారులు ఉన్నారు.

కుల రహిత సమాజం కోసం పోరాడుదాం

అంతర్గాం, సెప్టెంబర్ 29: కుల, మత రహిత సమాజ కోసం పోరాడుదామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఈ నరేశ్ పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దంపేట భగత్ సింగ్ భవన్‌లో జిల్లా నాయకుడు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడారు. అంబేద్కర్ లాంటి మేధావులు అనేక మంది మహాత్మా జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు కొల్లూరి మల్లేశ్, కే.జ్యోతి, మాజీ సర్పంచ్ సాంబన్న, మాజీ ఉపసర్పంచ్ భూమేశ్, నాయకులు రమేశ్, ఆనంద్, శంకర్, లింగపల్లి శంకర్, స్వప్న, మధునక్క, అమృతమ్మ తదితరులున్నారు.

వెల్ది కవితకు 'ఆచార్య' స్మారక పురస్కారం

యైటింక్లయిన్ కాలనీ,సెప్టెంబర్ 29: పట్టణానికి చెందిన అభయ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్, అఖిల భారత పద్మశాలి మహిళా విభాగం రాష్ట్ర కార్యదరిర్శ వెల్ది కవితకు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ ప్రభుత్వం ఆమెకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారం లభించడంపై పద్మశాలీలు హర్షం ప్రకటించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, చేనేత జౌలి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు కవితకు ఆహ్వానం అందింది.రాష్ట్రంలోని పలువురిని పురస్కారాలతో సత్కరించారు. కవితకు ఆచార్య స్మారక పురస్కారం ప్రదానం చేశారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

గోదావరిఖని, సెప్టెంబర్ 29: నగరపాలక సంస్థ పరిధి ఏడో డివిజన్ పవర్‌హౌజ్‌కాలనీలో కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. ఇక్కడ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ఎండీ నజీ మొద్దీన్, కంకణాల మానిక, రాజు, ఆరిఫ్, వినోద్, అజయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257

ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

శిథిలావస్థలో ప్యాడీ క్లీనర్

తుప్పు పడుతున్న తూర్పాల యంత్రం

ముత్తారం, సెప్టెంబర్ 29: మండలంలోని సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తుగా నిలుస్తున్నారు. ముత్తారంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లను తూర్పాల పట్టడానికి లక్షలు ఖర్చు చేసి ప్యాడీ క్లీనర్ మిషన్ ఏర్పాటు చేశారు. సీజన్‌లో వడ్ల కొనుగోల్లు ముగిశాక జాగ్రత్తగా భద్రపరచాల్సిన ఆ యంత్రాన్ని పీఏసీఎస్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఎండకు ఎండుతూ, వానలో తడుస్తూ తుప్పు పట్టే దశకు చేరుకుంది. అన్ని తామై చూసుకోవల్సిన పాలకవర్గం కనీసం వాటి విషయంలో కన్నెత్తి కూడా చూడడం లేదు. పాలకవర్గం మీటింగ్ లోనైనా కార్యాలయానికి సంబంధించిన యంత్రాలు వాటి సంరక్షణ విషయంలో పాలకవర్గం చర్చించి యంత్రాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

- ఒకరి మృతి, మరొకరికి గాయాలు

ధర్మారం,సెప్టెంబర్29: మండలంలోని ఎర్రగుంటపల్లి శివారులో కరీంనగర్ -రాయపట్నం రహదారిలో ఆదివారం మధ్నాహ్నం కారు బైక్‌ను ఢీకొంది. ఈ ఘటనలో లంబడి తండా (కే) గ్రామానికి చెంది న అజ్మీరా స్వామి నాయక్ (30) మరణించగా, గడ్డం రవి తీవ్రంగా గాయపడ్డాడు. ఏఎస్ఐ జలీల్ అహ్మద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లంబడి తండా (కే)కు చెందిన స్వామి నాయక్, రవి బైక్ పై ధర్మారం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఎర్రగుంటపల్లి శివారులో ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో స్వామి నాయక్ తలకు తీవ్ర గాయాలు, కాగా రవికి స్వల్ప గాయాలయ్యాయి. స్వామి నాయక్‌ను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి చనిపోయాడు. రవి కూడా ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. స్వామి నాయక్ సోదరుడు నర్సా నాయక్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ ఎర్రోజు సంతోష్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

బస్సును తోస్తున్న ఆర్టీసీ సిబ్బంది

మొరాయించిన ఆర్టీసీ బస్సు

మంథని, సెప్టెంబర్ 29: తెలంగాణ ప్రగతి రథ చక్రాలు మొరాయిస్తున్నాయి. ముందుకు కదల లేనంటూ మూలన నక్కి నక్కి ఉంటున్నాయి. చేసేది ఏమి లేక ఆర్టీసీ అధికారులు, సిబ్బంది మూలన పడ్డ కుక్కి బస్సులను రహదారుల పైకి ఎక్కించేందుకు నానా తంటాలు పడుతున్నారు. అందుకు సజీవ సాక్ష్యమే మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో వెళ్లలేనంటూ మొరాయించిన ఆర్టీసీ బస్సును తోస్తున్న దృశ్యం ఆదివారం 'నమస్తే తెలంగాణ' కెమెరాకు చిక్కింది. ఆదివారం ఉదయం 11: 15 గంటలకు మంథని నుంచి కరీంనగర్‌కు వెళ్లే మంథని ఆర్టీసీ బస్సు డిపోకు చెందిన టీఎస్ 19 టీ 9444 అనే నెంబర్ గల బస్సు కరీంనగర్‌కు వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరింది. బస్టాండ్‌కు వచ్చిన పాయింట్ మీదకు వెళ్లేందుకు మొరాయించింది. బస్సు ఎంతకు కూడా స్టార్ట్ కాక పోవడంతో అక్కడే ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు బస్సుతో కుస్తీ పడ్డారు. బస్సును వెనక్కి, ముందుకు దొబ్బుతూ నానా ఇబ్బందులు పడి స్టార్ట్ చేయించి రోడ్డు పైకి ఎక్కించారు. కండీషన్లు లేని బస్సులతో డ్రైవర్లు, సిబ్బంది పడుతూ వాటిని ముందుకు తీసుకెళ్తున్నారు.

కార్మిక నేతకు నివాళి

యైటింక్లయిన్ కాలనీ,సెప్టెంబర్ 29: ఐఎఫ్‌టీయూ నేత కుమారస్వామి వర్ధంతి సభను కాలనీలోని జీఎం ఆఫీసు వద్ద గల స్తూపం ఆదివారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధా న కార్యదర్శి ఐ కృష్ణ, నాయకులు కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బీ అశోక్, ఈ నరేశ్ పాల్గొన్నారు.

సింగరేణికి రూ.33వేల కోట్ల బకాయిలు చెల్లించాలి

ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య

గోదావరిఖని, సెప్టెంబర్ 29: సింగరేణికి రూ.33 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటీయూసీ అర్జీ-1 బ్రాంచీ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కోలకు బొగ్గు, విద్యుత్ సరఫరా చేసిందన్నారు. బొగ్గు అమ్మకాల్లో రూ. 12వేల కోట్లు, విద్యుత్ సరఫరాకు గాను రూ.17వేల కోట్లు సింగరేణికి బకాయి ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.4వేల కోట్ల వరకు బకాయి పడిందని, మొత్తం రూ. 33వేల కోట్లు సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐటీయూసీ లేఖ రాసినట్లు తెలిపారు. ఐఎన్టీయూసీ తమ ప్రభుత్వమని చెప్పుకోవడం కాదని, సింగరేణికి బకాయిలు ఇప్పించాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు ఎంఏ గౌస్, పిట్ కార్యదర్శులు, ఉన్నారు.

కేరళ సెంట్రల్ యూనివర్సిటీకి గురుకులం విద్యార్థిని ఎంపిక

శ్వేతసంజన

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 29: కేరళ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యానగర్‌కు చెందిన గురుకులం విద్యార్థి శ్వేతసంజనకు సీటు లభించింది. ఇటీవల సెంట్రల్ యూనివర్సిటీ విడుదల చేసిన కామన్ ఎంట్రన్స్ పీజీ పరీక్ష ఫలితాల్లో ఎస్సీ కోటాలో 18వ ర్యాంకు సాధించి, కేరళ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఎస్సీలో జెనొమిక్ సైన్స్ గ్రూప్‌లో సీటు దక్కించుకుంది. శ్వేతసంజన సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గురుకులంలో పదోతరగతి, మల్లాపూర్ గురుకులంలో ఇంటర్, ఘట్‌కేసర్ గురుకులం కళాశాలలో మైక్రో బయోలజీ డిగ్రీ పూర్తిచేసింది.

వైభవంగా బొడ్డెమ్మ నిమజ్జనం

బొడ్డెమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు

మంథని, సెప్టెంబర్ 29: బొడ్డెమ్మ నిమజ్జన వేడుకలను మంథని పట్టణంలో మహిళలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. చెరువు మట్టితో ప్రత్యేకంగా బొడ్డెమ్మ ప్రతిమ తయారు చేసుకొని గత తొమ్మిది రోజులుగా వివిధ రకాల పూలతో ప్రతీ రోజు ఆలంకరిస్తూ ఆట పాటలతో మహిళలు సందడి చేశారు. బొడ్డెమ్మ ఆటలో చివరి రోజైన తొమ్మిది రోజు మహిళలంతా బొడ్డెమ్మ ఆటలు ఆడిన ఆనంతరం వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా ఆలంకరించిన రీక్షాలో బొడ్డెమ్మ ప్రతిమ నుంచి ఉంచి మంగళహారతులతో మేళా తాళా